R.No.M 3152. Estd. 1930

జమీన్ రైతు

THE ZAMIN RYOT
THE ANDHRA NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)
సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 17 సంచిక 39	శుక్రవారం - 27-9-46 - నెల్లూరు.	వెల 0—1—6

ఇండియాలో బ్రిటిష్ హైకమీషనర్

భారతదేశంలో బ్రిటన్‌కు ప్రాతినిధ్యంవహించి ఇండియా బ్రిటనులమధ్య ఆర్థిక సంబంధ బాంధవ్యాలను కొనసాగించేందుకుగాను బ్రిటిష్ హైకమీషనరుగా పెరెన్సు షోగాగారిని నియమించారు. వైస్రాయి విషయాలుకాక మిగత అన్నివిషయాలలోను వీరు బ్రిటిష్ ప్రతినిధిగా వుంటారట. వీరు బ్రిటిష్ విదేశాంగ కార్యాలయంలో మంచి పేరున్నవారు. మనకు పూర్తి స్వతంత్రం వచ్చినప్పుడు వీరు బ్రిటిష్ రాయబారిగా మారి పోగలరట. ఇండియాకు బయలుదేరుతున్నారు.

ఖాదీ ఆర్థిక వ్యవస్థ:

హిందూ దేశానికి దీని ఆవశ్యకత.

భారతదేశంలో బట్టల పరిశ్రమనే ప్రధానముగ యెంచి, 40 కోట్లమంది భారతీయులకు బట్టలుగుడ్డ కల్పించుటకే ప్రభుత్వం పూనుకొనేట్లయితే, శక్తిగల వారందరు బట్టల పరిశ్రమలోనే నిమగ్నులైపోతారు. వైద్యం, విద్య, రవాణా, రక్షణ మున్నగు అనేకకాలం కార్యనిర్వహణకు మనుష్యులే దొరకరు. కావున బట్టలు అవసరమయినంతమైన పరిశ్రమకాదు" అని జూన్ 27 న ఈస్టర్న్ ఎకానమిస్టు అనుపత్రికలో ఒకవ్యాసం ప్రకటితమైంది.

ఆ వ్యాసమునందలి ముఖ్య హంశములు:

(1) "మనిషికి 20గజముల గుడ్డచొప్పున భారతి ప్రజల అవసరాలకు 800 కోట్ల గజాలగుడ్డ కావాలి

(2) దీనికి అవసరమైన నూలువడుకుటకు 330 లక్షలమంది పనిచేయాలి.

(3) గుడ్డనేయుటకు 108లక్షలమంది పనిచేయాలి.

(4) జిన్నింగు, కార్డింగులకు 58 లక్షలమంది కావాలి. ఈవిధంగా అచ్చంగా బట్టల వుత్పత్తికే 5 కోట్లమంది కావాలి.

(5) ఇదిగాక యేటేటా 330 చరఖాల పునర్ని ర్మాణము, 5 లక్షల మగ్గములరిపేరు, 400 పౌన్ల దూదిబేళ్లు, 55 లక్షల వుత్పత్తిచేసి, సేకరించి రవాణాచేయటం ఆదిగాగల తదితర వువవృత్తులకుకలిపి మొత్తం 7 కోట్లమంది బట్టలలో నిమగ్నమైవుంటారు.

జనసంఖ్యలో నూటికి 40 మంది మాత్రమే పని చేయ శక్తిమంతులుగ పరిగణించేట్లయితే భారత దేశంలో పనిమంతులు 16 కోట్లమంది అన్నమాట.

పై లెక్కలప్రకారం 7 కోట్లమంది గుడ్డల పరిశ్రమలో నిమగ్నమైవుంటే, ఆహారోత్పత్తికి యితర జీవితావసర వస్తూత్పత్తికి మిగిలిన 9 కోట్లమంది మాత్రమేవుంటారు. కాని ఒక్క ఆహారోత్పత్తికే 11 కోట్ల మందిగావాలి. కాబట్టి బట్టల ప్రధానపరిశ్రమ గాగాక, వ్యవసాయదారుల వుపవృత్తిగ మాత్రమే మనగలదు."

ఈ హంశములను ఒక్కొక్కటి తీసుకొని పరిశీలించుదాం. నేతపనివారు 108 లక్షలమంది కావాలన్నారు. నేతగానికి తోడ్పడువారందరినీకలిపిన అంతే యగునో, అది సరియైన సంఖ్యయగును. యీ నాడు భారతదేశంలో 100 లక్షలమంది చేనేతపనివారున్నారు. నేయడానికి నూలులేక వారిమగ్గాలు మూలపడిపోతున్నాయి. వారి మగ్గాలకు పని చూపుతుంది ఖాదీపరిశ్రమ. ఏమైన నేతపరిశ్రమకు సంబంధించి నంతవరకు అర్థం లేదాక్షేపణ.

చరఖాలు ప్రతియేటా లక్షలాదిగ తయారుచేయ నవసరంలేదు. మొదట్లో చరఖాలు తయారుచేయవలసియున్నా లక్షలకొలది తయారుచేయనవసరంలేదు. చరఖాలు, మగ్గాలు అవసరమైనవాటికన్న అధికంగానే మనదేశంలోవున్నాయి. వాటిని రిపేరుచేస్తే చాలు. అంతే చరఖాలు, మగ్గాలు తయారుచేయుటకు అట్టే మొక్కువమంది అక్కరలేదు.

ఆదిగాక అఖిలభారత చరఖాసంఘం అనుభవం వల్ల, బట్టలవుత్పత్తి కేంద్రాలలో ఖాదీపరిశ్రమ దిన దినాభివృద్ధి చెందుతున్నట్లున్నా, చరఖాల మగ్గాల రిపేరుకు ప్రత్యేక ప్రవీణులవసరం లేకుండా, వ్యవసాయ పరికరములను తయారుచేయు గ్రామ వడ్రంగులే అవసరపడతగలరనియు వారికి యీనాడు చేతినిండా పనిలేదనియు, ఖాదీపరిశ్రమ పెంపొందితే,

వారికి చేతినిండా పనిలభించ గలదనియు విదిత మౌతుంది.

ఇకపోతే 55 లక్షల బేళ్లదూది వుత్పత్తినిగురించి ప్రత్యేకంగా ఆలోచించవలసినపనిలేదు. ఎందువల్లనంటే నేడు 60 లక్షల బేళ్లదూది వుత్పత్తవుతున్న దీనిలో, దూదిబేళ్లరవాణా మున్నగువాటితో నిమిత్తం లేకుండా, ఏవూరుకావూరు ప్రత్తి పండించుకోవాలి. ఇది సంభవమైతే మధ్యవర్తులౌగారి వ్యాపారులు, జిన్నింగు, ప్రెస్సింగు ఫ్యాక్టరీలతో నిమిత్తంలేకుండా పోతుంది.

"ఇక నూలువడకటకు 330 లక్షలమంది కార్మికులు కావాలనేహంశం ఒకటున్నది. ఈ కార్మికులు రోజుకు 8 గంటలు పనిచేస్తే, అవసరమైన నూలు వడకటం జరుగుతుంది" అని వారివాదం. కాని ఖాదీ పద్యమతత్వం అదిగాదు స్వయంపోషకత్వం ప్రదానక్రింద ప్రతివాడు బట్టలను వుపవృత్తిగ పరిగణించాలి.

పై వ్యాసకర్త అంచనాప్రకారం పనిచేయగల శక్తిమంతులు 16 కోట్లమంది. రోజుకు అరగంట నూలువడుకుతే 8 కోట్ల గంటలపని వస్తుంది. బయట పనులుచేయనివారు 24 కోట్లమందివుంటే, అందు పిల్లలు, వృద్ధులు 12 కోట్లమందివుంటే, మిగతా 12 కోట్లమందివుంటారు. 16 కోట్లమంది పనివారలతో తోడుగా. వీరు రోజుకు ఒకగంట ఖాదీపరిశ్రమకు వినియోగించగలరు. ఈ 16 కోట్లమంది పనివారల లోనే 11 కోట్ల మంది వ్యవసాయదారు లున్నారు. సంవత్సరంలో మూడునెలలు వారికి నిరుద్యోగమే. ఈనిరుద్యోగకాలమందు, త్రైకాలంగం రోజుకు 2 గం॥ చొప్పున ఖాదీపరిశ్రమయందు పనిచేయగలరు.

ఈ విధంగా ఖాదీనూలు వడకుటలాంటి పనులకు 32 కోట్ల పనిగంటలు కావాలనివుంటే 42 కోట్ల పని గంటలు, ఆర్థికవ్యవస్థలో ఎట్టి తారుమారు లేకుండగనే లభిస్తాయి, ఇంకా అదనపు పనిగంటలు కావాలిస్తే, ఇండ్లలోవుండి పనిచేసే 12 కోట్లమంది రోజుకు గంటకు మించియే ఖాదీపరిశ్రమయందు నిమగ్నులు కాగలరు.

కాబట్టి విశ్రాంతికాలమందు ప్రజలందరు ఖాదీ పరిశ్రమలో పనిచేయవచ్చు. ఇతర పరిశ్రమలలో పనిచేస్తున్నవారి నెవ్వరిని ఖాదీపరిశ్రమలోనికి మార్చ వలసరంలేదు సరిగదా, జిన్నింగు, ప్రెస్సింగు ఫ్యాక్టరీలు, బట్టలయంత్రాలలో పనిచేసే పదిలక్షలమంది కార్మికులు ఇతర అవసరపరిశ్రమలకు వినియోగపడతారు ఖాదీమూలాన.

కావున భారత ఆర్థికవ్యవస్థ ఖాదీపునాదిపై నిర్మితంగావాలి. అట్లుగాక కేంద్రీకృతమైన, భారీ యంత్ర పరిశ్రమలపునాదిపై భారత ఆర్థికవ్యవస్థ నిర్మితమగుచో గ్రామాలలో శాంతి, సౌఖ్యము, సౌభాగ్యములుండజాలవు.

(హరిజనబంధులోని కృష్ణదాస్ గాంధీవ్యాసము ననుసరించి) (హరిజన్ సెప్టెంబర్ 8.)

గోవాడ హిందీకాలేజి

గోవాడలో జాతీయ హిందుస్థానీ కాలేజీనిపెట్టి 'సాహిత్యరత్న' కస్తూరి సుబ్బారావుగారు రాష్ట్రభాష, ప్రవేశిక, విశారద తరగతులకు అక్టోబరు 1 నుండి విద్య గరుపుతారు. —కా. మ. రావు

జమీందారీల రద్దు వెంటనే జరుగవలెను

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ తీర్మానాలు.

మొన్న 8 తేదిన ఆంధ్రరాష్ట్ర సాధారణసభ బెజవాడలో 3 రోజులపాటు జరిగింది. రాష్ట్రంలోని పరిస్థితులను చర్చించుకున్నారు. అవసర వస్తువుల ధరలవిషయంలో ప్రభుత్వంవారు యింతవరకు చర్య తీసికోలేదని, జమీందారీలను తక్షణమే రద్దుచేయాలని తీర్మానించారు.

60 ఎకరాలమాగాణి, 100 ఎకరాల మెట్టకు మించియున్నవారినుండి భూములతీసికొని భూములేని వ్యవసాయకూలీలకు పంచిపెట్టవలెనని. భూమిని మక్తాకివ్వటం నిషేధించాలని, గతజనవరి 1 నుండి పై పేర్కొన్న పెద్దభూస్వాములకు పంటలో ¾ వంతే మక్తాయివ్వాలని, కౌలుదారులకు శాశ్వతహక్కువుండాలని, అంతకన్నా తక్కువ భూకామందులు స్వంతసేద్యం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

నెల్లూరు అనకట్టయొద్ద నీరునిలుపుటకు ప్రయత్నము.

పెన్నానదిపైన వంతెనకట్టుటకు ప్రభుత్వము ఇదివరకే నిశ్చయించింది. ఈ వంతెనను ఆనకట్టవద్దనే నిర్మించి క్రింద నీరు లక్ష ఏను అడుగుల వరకు స్టాకుచేసి చిన్నచెరువుగా ఏర్పరిచినచో నెల్లూరుతాలూకావారికి లాభకరమని తోచుటచే ఆ ఏర్పాటునుగూర్చి ప్రస్తుతము యోచన చేయుచున్నది. రైతులు జిల్లాలోని ఇటువంటి నీటిపారుదల స్కీములవిషయమై ఎక్కువ శ్రద్ధవహించకపోయిన యెడల అమ్మలయినా అడుగనిదే పెట్టదు. యిందు నిమిత్తము జిల్లాకంతా ఒక ఇర్రిగేషన్ కమిటీని ఏర్పరుపదలచినాము. —వెన్నెలకంటి రాఘవయ్య, అసెంబ్లీ మెంబరు-నెల్లూరు డివిజన్.

భూములులేనివారికి భూములివ్వాలి ప్రకాశంగారే ప్రధానిగుండవలెను.

నెల్లూరుజిల్లా వ్యవసాయకూలీల మహాసభలో తీర్మానాలు.

22 తేది మధ్యాహ్నం 1 గంటకు నెల్లూరు పుర మందిరాన నెల్లూరుజిల్లా వ్యవసాయకూలీలమహాసభ కోరాబత్తిన చిన్నయ్యగారధ్యక్షతన జరిగింది. పార్లమెంటరీ కార్యదర్శులు బి. యస్. మూర్తి, ఆర్. సుబ్బయ్యర్ గార్లు, అధ్యక్షుల పెద్దవూరేగింపుతో సభకువచ్చిరి. మన సెక్రటరి వెన్నెలకంటి రాఘవయ్య పేమూరు లక్ష్మయ్యగారలుండిరి.

సభలో పలువురు పల్లెటూరి వ్యవసాయకూలీల ప్రతినిధులు తమకష్టములు చెప్పుకొనిరి.

రేపల్లె మాలవాడకు రేషన్‌కార్డు లివ్వలేదని, పొట్టపూరి చెరువులో వేసితున్నవాడు నీకేలారనీ, పర్వేదులో తీర్చుకున్న భూములను మిరాసిదారులకిచ్చివేశారనీ, అత్తివరపు రెడ్డిగారు దౌర్జన్యంచేశారనీ యింకా చాలామంది పలురకాలకష్టాలు చెప్పుకున్నారు.

తరువాత: బి. యస్. మూర్తిగారు ఉపన్యసిస్తూ - నేను పూరి గుడిసెల్లోనే పెరిగాను, మీ వాడినే. యిలాంటి క్రూరచర్యలింకా 1946 లో గూడ జరుగుతున్నవంటే ఆవేశంగున్నది. భూదేవి మాలవాళ్లను చూస్తే గేదెలు లేగలమచూచి చేసినట్లు, పంటలవేస్తుంది. కాని లేగల మూతులకట్టేసినట్లు భూకామందులు మాలవాళ్ల మూతులు కట్టేస్తున్నారు. ఈ దేశంలో కూడు, గుడ్డ, మతి, లేదు. కష్టాలుచెప్పుకోను స్వతంత్రంగూడ లేదు. మాలవారికి జాతిమతాలులేవు. వీరాభిమానంగ చూస్తారు. ఆగ్రజాతులకు స్వార్థ యాడ లేవు. గాంధీగారికాలంలో వున్నారు. ప్రభుత్వం మారిపోయింది. అదిగో సూర్యుడు.

2 తేదిన జాతీయప్రభుత్వం నెలకొల్పబడింది. గాంధిగారి ఆదర్శం - దేశం కూలీలకు చెందాలని - యిక ఆప్రకారం అంతా యేర్పాటయిపోతుంది - మీరంతా సుఖంగాజీవిస్తారు అని వుద్బోధించారు.

తర్వాత సుబ్బయ్యర్‌గారు దీర్ఘోపన్యాసంచేశారు. తర్వాత వెన్నెలకంటి రాఘవయ్యగారు: ప్రకాశంగారిని కూలద్రోయాలని కొంతమంది కుట్రపన్నుతున్నారు. ఆయన గొప్ప ప్రతిభాశాలి. ఈ దరిద్రుల ఆలోచనలు కొనసాగవు అని వుపన్యసించిరి. తర్వాత ప్రకాశంగారే ప్రధానిగుండవలెననే అఫిషియల్‌తీర్మానము యేకగ్రీవంగా అంగీకరింపబడింది. తదుపరి భూములు లేనివారందరికి భూములుపంచిపెట్టాలని మరోతీర్మానం యింకకొన్ని తీర్మానాలుచేశారు. సభ జయప్రదంగా జరిగింది. —మా. వి.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ మహిళాసభ

6 తేది నెల్లూరులో ఆరోగ్యమంత్రిణి రుక్మిణమ్మగారి అధ్యక్షతన

సైపధ 29 తేది జరుగకు 6-10-46 సోమవారం జరుగుతుంది, ఆరోగ్యమంత్రిణి శ్రీమతి రుక్మిణీలక్ష్మీపతిగారు అధ్యక్షత వహిస్తారు. నామెల్లరు దయచేయ ప్రార్థితులు. పొణకా కనకమ్మ, వైటవారికి వసతులు, కస్తూరిదేవి విద్యాలయంలో.

NOTICE
To our worthy customers

We beg to announce that we can offer you penicillin, Sera, and vaccines fresh from frigadaire.

C. R. GOPAL BROS.,
Trunk Road :: :: :: Nellore.

చిత్తూరు జిల్లా కోర్టులో.

O. P. No. 36 of 1946.

In the matter of the estate of the deceased N. C. Ramanujachariar.

R. కళ్యాణమ్మ — మనుదారు.

నోటీసు.

మనుదారు పురుషుడు చనిపోయిన యన్. సి. రామానుజాచార్యుల యొక్క వుయిల్ శాసనం ప్రకారం వార్కి చేరవలసిన గవర్నమెంటు ప్రామిసరీ నోటులు పంపు కాన్సొలిడ్యూషన్ రు 862-0-0 వగైరాలను తాను తీసుకొనుటకు సర్టిఫికెట్టు యిప్పించను కోరి దాఖలు చేసుకొన్న మనువు తే 30—9—1946 దికి వాయిదా వేయబడియున్నది. గాన సదరు సర్టిఫికెట్టును ఆమెకు యిప్పించువిషయంలో యెవరికైనా ఆక్షేపణయున్న యెడల వాయిదాదినం పగలు 10 గం॥ హాజరై మీఆక్షేపణలను తెలిపించుకోవలసినది.

పి. వెంకటసుబ్రహ్మణ్యనాయుడు,
పిటీషనర్ ప్లీడరు.

నెల్లూరు జిల్లా కోర్టులో.

ఓ. పి. నెం. 101/46.

నెల్లూరు జిల్లాబోర్డువారు .... పిటీషనరు.

యిందువల్ల యావన్మందికి తెలియజేయడం మేమనగా:

కోవూరుతాలూకా కోవూరుగ్రామ కాపురస్తుడు లేట్ నన్నపరెడ్డి శేషురెడ్డి వ్రాయించిన 22-11-38 తేదిగల వీలునామాప్రకారం అతనితాలూకు ఆస్తికి నెల్లూరు డిస్ట్రిక్టుకోర్టువారిని యగ్జిక్యూటరుగా నియమించినారనిన్ని, సదరు వీలునామాలో నమూదైన ప్రకారం కోవూరుతాలూకా కోవూరుగ్రామంలో బ్రాహ్మణవీధిలో సదరు శేషురెడ్డికి హక్కు అనుభవం కలిగిన 80 అంకణముల కాళీస్థలంలో ఆయుర్వేద వైద్యశాల నిర్మించవలసివున్నందుకు కోవూరు గ్రామ కాపురస్తుల సదరు స్థలం బండ్లువగైరాలు రాకపోకలకు వగైరాలకు యిరుకుగా వున్నందున వసతి అయిన ప్రదేశంకాదనిన్ని, కోవూరుగ్రామ పంచాయతీబోర్డు ఆఫీసుప్రక్కనవుండే శ్రీ కాటంరెడ్డి రామిరెడ్డిగారి మాగాణిభూములను అతను యిండ్లనివేశములకై విక్రయించుచున్నందున సదరు ప్రదేశంలో ఒక ప్లాటును కొనుగోలుచేసి అచట ఆయుర్వేద వైద్యశాల నిర్మించమని ఒకమహజరు అర్జీని పిటీషనరు కోర్టువారికి తే 9-4-46 దిన పంపుకోగా కోర్టువారు తమ డివిజనల్ ఇంజనీరువారిని సదరుస్థలములను తనిఖీచేయమనగా వారు సదరు కాటంరెడ్డి రామిరెడ్డిగారి తాలూకు వారిస్లాము దాఖలా సర్వే నెం. 1078 A and B ప్లాట్లో కోవూరు కొత్తవూరు రోడ్డుకు తూర్పున 169 అంకణముల కొనుగోలుచేసి అచ్చట వైద్యశాలను నిర్మించుటయుక్తమని 15-4-46 తేదిన కోర్టువంపినారనిన్ని, డిస్ట్రిక్టు నెల్లూరు జిల్లాడాక్టరు వారుపహా సదరుస్థలం యుక్తమైనదని వ్రాసియున్నారనిన్ని, ఇట్టి సందర్భములలో పిటీషనరు కోర్టువారు సదరు వైద్యశాలవిషయమై లేట్ నన్నపరెడ్డి శేషురెడ్డిగారు వారి వీలునామాలో నమూదుచేసిన వారి తాలూకు కోవూరు బ్రాహ్మణవీధిలోని 80 అంకణములను విక్రయించి, పైనమూదుచేసిన కోవూరు కొత్తూరు రోడ్డుకు తూర్పున కాటంరెడ్డి రామిరెడ్డిగారి మాగాణి సర్వే నెం. 1078 A. B ప్లాట్లో 169 అంకణముల కొనుగోలుచేసి అచట ఆయుర్వేదవైద్యశాల నిర్మించుటకైఉత్తర్వుయిప్పించమనికోరి ఈనెంబరున పిటీషను దాఖలుచేసుకున్నందుకు సదరు పిటీషను తే 7—10—46 దికి వాయిదా వేయబడివున్నది. యీవిషయమై ఎవరికి యేలాటి ఆక్షేపణయున్నప్పటికిన్ని ఆరోజుపుదయం 10 ఘంటలకు నెల్లూరుజిల్లా కోర్టులో హాజరై తెలుపుకోవచ్చును.

టి. ఏ. శివరామయ్యగారు, బి.ఎ.బి.ఎల్.
పిటీషనర్ ప్లీడరు

ప్రకటన.

నేను రాట్నములు తెప్పించి నూలు వడకుటకు వడుపాయములు కలుగజేసియున్నాను. నేర్చుకొనవుత్సాహము గలవారికి వుచితముగా నూలువడకుటకు నేర్పించబడును.

రాట్నములు - యేకులు - దూది - కదుర్లు మా ఆఫీసువద్ద ఖరీదుకు తీసుకొనవచ్చును.

యన్. బాలక్రిష్ణయ్యనాయుడు, కోట.

ఆంధ్రరాష్ట్ర జమీన్‌రైతు ఆంధ్రరాష్ట్ర ఇనాంరైతు

—

మహాసభలు - 6—10—46

ఒంగోలు జయరాం టాకీస్‌లో

—

ప్రారంభకులు

గోగినేని రంగనాయకులుగారు

గోవినేని లక్ష్మీనారాయణగారు

అధ్యక్షులు

నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

అరికెపూడి రామనాథం చౌదరిగారు

జమీన్‌రైతు

వ్యయ, ఆశ్వయుజ- శుద్ధ విదియ

27—9—46 :: శుక్రవారం.

జమీందారీ విధానం రద్దు.

ఆ. భా. కాంగ్రెసు వర్కింగు కమిటీ వారు ఢిల్లీసమావేశంలో-గత కాంగ్రెసు ఎలెక్షన్ ప్రణాళికవాగ్దానప్రకారం జమీందారీ మున్నగు మధ్యవర్తి పద్ధతులను రద్దుజేయవలయుననియు, అన్నిరాష్ట్రాలు యీ విషయంలో సూచనలను రెండుమాసాల్లో తమకు పంపవలెననియు తీర్మానించినది.

రాష్ట్ర మంత్రివర్గాలేర్పడి ఆరు మాసాలగుచున్నా యీజమీందారీవిధానాన్నిగూర్చి ఏ ఒకటి రెండు ప్రభుత్వాలో తప్ప తక్కిన వింతవరకు మీనమేషాలు లెక్కబెడుతున్నవేగాని ముందుకు నడవడంలేదు.

మద్రాసు మంత్రివర్గంగూడ అదేంఖర్మమోగాని యీ విషయంలో తప్పటడుగు లేస్తున్నదేగాని యిదమిద్ధమని యీనాటికీ నిర్ణయించు కోలేకున్నది. ప్రధానమంత్రి రెండుబిల్లులు ఒకేమాటు రావచ్చునని అభయమిచ్చినా యీమధ్య రివిన్యూమంత్రి మాట్లాడుతూ రెండుమాసాల్లో ఎస్టేటుల్యాండు సవరణ చట్టము తెస్తామని పలికినాడేగాని, జమీందారీ రద్దువిషయప్రసక్తేలేదు. ప్రధాని యీవిషయంలో మనరాష్ట్రమే ముందంజ వేసింది అని గర్వపడ్డా, ఈనాడు వెనకంజ క్రిందకే జమవడ్డది.

ఇకనైనా కాలహరణవు సవరణ చట్టాలను కుంగలో దొక్కి జమీందారీ రద్దువిషయాన్ని గూర్చి వెంటనే కృషిచేయవలయునని కోరుచున్నాము. మరియు ఇనాంగ్రామాల విషయంలో యెన్నో అపోహలు ప్రబలుతున్నవి. ఈ దురూహకు కారణాయిగూడ లేవనడానికి వీల్లేదు. పదిసంవత్సరాలనాడు జమీందారీలక్రింద తీర్మానమైపోయిన యినాంగ్రామాల విషయంలో యీనాడు అన్యధా యేమైనా జరిగినయెడల కాంగ్రెసుసంస్థ నిందలుపాలు గావలసియుంటుంది. కావుననే యీ విషయాన్ని మేము పదేపదే హెచ్చరిస్తున్నందుకు క్షమించాలి.

—

బెజవాడ చంద్రశేఖరరెడ్డిగారి అస్తమయం

●

అజాతశత్రువు, అమలవర్తనుడు, స్థితప్రజ్ఞుడు, గుప్తదాత, నిరాడంబర దేశసేవకుడు, రాజయోగి యగు బెజవాడ చంద్రశేఖరరెడ్డిగారి అకాల మరణమునకు విచారించుచున్నాము. రెడ్డి గారి ఆత్మకు శాంతిగలుగుగాక. వారి కుటుంబానికి, ఆప్తబంధువర్గాలకు మా సానుభూతి తెలుపుచున్నాము.

—

సమాలోచనము

రష్యాలో అశాంతి.

రష్యాచుట్టు యినుపగోడ కట్టుకొని వుండడంవల్ల అచటి మంచి బాగా తెలియక పోవడమేకాకుండా అపోహలకు అవకాశం జాస్తి అవుతున్నది. ఏచిన్న విషయం జరిగినా సమాజవాద విరోధులు కొండంతలుచేసి ప్రచారంచేయడం సహజమైపోయింది.

ఈమధ్య స్టాలిన్ సమిష్టి వ్యవసాయ క్షేత్రాం పాలకుల, కొందరు రైతులను దండించినారు. క్షేత్రపాలకుల సమాజవాద సిద్ధాంతాలకు భిన్నంగా భూమిని సొంతంచేసుకొని కమ్యూనిజానికి విరోధులైనారు. ముఖ్యంగా యుక్రేనుయుద్ధంలో జర్మనుల పాలనక్రింద కొత్తవిధానాల నేర్చుకొని పాతవాటిని త్యజించడం సహజం. దీనినే రష్యా మరల దక్కించుకొన్నదనుకోవవచ్చును.

రాజకీయాలలో ప్రతిపక్షుల సమయించడం పరిపాటి. పరాసువిప్లవ అరాజకదినాలలో రాజవంపిన దానికంటె ఎక్కువమందిని ప్రజానాయకులే, ఒక్కొక్కరు అధికారంలోనికి వచ్చినప్పుడు ప్రతిపక్షుల చంపినారు. ఇదేవిధంగా స్టాలిన్ చేస్తున్నాడనడం సత్యదూరంకాదు. మనవారుగలిచి, జర్మనులను యుద్ధఅత్యాచారాలకుగా విచారించడంలేదా?

రచయితల విషయంమాత్రం అట్టిదికాదు. దానస్వాతంత్ర్యాన్ని అణకట్టడం యీ యుగధర్మంకాదు. సామ్రాజ్యవాదుల పోకదేయిది. కొత్తవిషయాలు తెలిసికొన్నంత మాత్రముననే వారిభావాలు మారుననుకొంటే, అసలు రష్యాసిద్ధాంతాలలోనే సత్తాలేదని అంగీకరించవలసివుంటుంది. అన్నివాదాలు వినవలెయాలకదా! దీనిని నిరోధించడం నిరంకుశము. మనబంగారు మంచిదైతే భయమెందుకు?

ఈపాటికే యింగ్లండు కన్సర్వేటివ్ పత్రికలు గలభాచేయడంసత్యాన్వేషణకు తోడ్పడినవికాజాలవు. యుద్ధానంతరం దేశం స్థిమితపడడంలో ఎన్నోక్లిష్టాలు ఏర్పడగలవు. శాంతించినతర్వాత దాగోగులు నిర్ణయించవలసివుంటుంది.

రష్యాలో మానవజాతికొరకు పెద్ద పరిశోధన సాగుతున్నదనాలి. మార్క్సుసిద్ధాంతాలఎన్నోమార్పు లెనిన్ ఆచరణయోగ్యాలుగా చేసినారు. అనుభవంలో వాటిని ఇంకామార్పు పరిచేసినాడు స్టాలిన్. 1937 లో నిర్ణయింపబడిన సోవియట్ రాజ్యాంగప్రణాళిక ఇతరప్రజాస్వామ్య దేశప్రణాళికలకు ఏమంత భిన్నంగాలేదు. యోగ్యతనుబట్టి పారితోషికము. స్వార్జితవిత్త పోషణలు గుర్తించబడినవి. కాబట్టే 50 శతం మొదలు 5000 శతగాండ్రు ఏర్పడినారు. మిగిలిన డబ్బును బ్యాంకులలో బెట్టుకొని 7% వడ్డీని అనుభవిస్తున్నారు పౌరులు. వ్యక్తులు చిన్నవ్యాపారాల చేసుకొనవచ్చును గాని యితరుల కొల్లగొట్టరాదు. అంటే అందరికి సమానావకాశాలు—ఆకలిలేని పరిస్థితులు వెలసివున్న వికాస.

వ్యక్తిస్వాతంత్ర్యం లేదనవచ్చును. ఇది నియంతల పాలనలో ప్రధమసూత్రం. ఇది ఒకసారి ప్రజలకు మేలుగూర్చినా మరియొకమారు కీడుసుగూడ కలిగిస్తుంది.

క్రిమెయా, కాకసస్‌రాష్ట్రాల సంపూర్ణస్వాతంత్ర్యం పెరికివేయబడి, అవి సమష్టి రష్యా రాష్ట్రభాగాలుగా చేయబడినవి.

ఈవిషయం భారతరాజకీయాలకు ఒకగుణపాఠం నేర్పగలదు. వివిధరాష్ట్రాలకు ఒసంగబడిన స్వాతంత్ర్యం బూటకమని, సందిసబలో ప్రతిపక్షులసంఖ్య హెచ్చించుకొనే యిట్టిస్వాతంత్ర్యం యివ్వబడిందని యీ యెత్తుకు అర్థం అని యిప్పుడు బాగా తేలిపోయింది. అంతే బలవత్తరమైన కేంద్రమే రష్యా రాజ్యాంగ ప్రణాళిక ప్రాణమని విశదమైంది. మన కమ్యూనిస్టు భయ్యాలు, పాకిస్తాన్ ఆరాధకులు స్వయంనిర్ణయాధికారానికి రష్యానుచూపి పాకిస్తాన్ యివ్వమంటారు. ఇక, వీరు యీ వాదాన్ని రష్యా సామ్యంచూపి చేయకుందురుగాక.

ఏమైతేనేమి! రష్యాలో ఏదోకొంత ఆంతరి అశాంతి వున్నది. ఇతరులకు స్వయంగా చూసేదానికి అవకాశం యిస్తే యీ సంశయ మేఘాలు విడిపోవచ్చునేమో!

ప్రపంచశాంతి.

యుద్ధంవిరిచిన సంవత్సరానికిగూడ విజయులమధ్య సామరస్యంకుదరక పోవడం దురదృష్టం. అన్నిటా, అప్రతిమానమైన అమెరికాఆశలు, ఇంగ్లండు ఆత్మరక్షకమార్గాలు, రష్యాబల సమీకరణం ఒకటితోనొకటి ఢీకొని అశాంతిని కలిగిస్తున్నవి. వీరు ఏమిచేసినా స్వబల పోషకంగానే వుంటుంది.

అమెరికా—ప్రపంచమందంతా ముఖ్యంగా పసిఫిక్ మహాసముద్రంలో నావికావైమానిక ఆశ్రయాల ఏర్పచుకుంటున్నది. అటంబాంబుల పరిశోధించి అభివృద్ధిచేసుకొంటున్నది. మధ్యప్రాచ్యంలో కాపాడుతున్నది, అరబ్బుల మచ్చికచేసుకొంటున్నది. ప్రపంచసంపత్తును అనుభవించను ప్రయత్నించి. తన వ్యాపారాభివృద్ధిమార్గాల చూచుకొంటున్నది. యూరపులో రష్యాను నిరోధించగలిగిన పక్షాన్ని సృష్టించి పోషించ దలచుకొంటున్నది. దీనికిగా ఇంగ్లండుకు అప్పిచ్చి, దానిచేత తనకార్యాన్ని చేయించుకొంటున్నది.

ఇంగ్లండు, అమెరికాసహాయంతో తన స్థితిని దక్కచేసుకొంటూ రష్యాబ్యూహాలను నిరోధిస్తున్నది. పెరిగే రష్యా అధికారానికి ప్రతిబంధకాలకల్పిస్తూ, మధ్యధరాసముద్రంలో తనబలాన్ని పెంచుకొంటూ, ప్రతివిషయంలోను అమెరికా తనకు సహాయపడవల్లు, తనసామ్రాజ్యాన్ని రక్షించేటట్లు చేసుకొంటున్నది. ఇది అమెరికాను రష్యాతో యుద్ధానికి దింపుతుందని రష్యాపక్షంవారి వాదన, వాలెస్‌లోటి అమెరికనులవాదము. ఇంగ్లండు యిచ్చినయెడల రష్యాకు యివ్వకపోవడం యీవాదానికిబలం.

—కొరవ 6 వ పేజిలో

బ్రహ్మాండమైన నాటకం

11-10-46 ఆదివారం నెల్లూరు వినాయకలో

బెజవాడ న్యూథియేటర్సువారి

వీరాభిమన్య

పంచాంగం రామానుజాచారి — స్థానం నరసింహారావు — యన్. వి. యల్. నరసింహాచార్యులు — కొచ్చర్లకోట సత్యనారాయణ — బెల్లంకొండ — నిడిముక్కల — శ్రీమతి చంద్రకాంతం నటింతురు.

కవి: తిరుపతి వేంకటకవులు సత్యనారాయణ బహద్దర్

రేట్లు: రు 5—4—0, 4—4—0, 3—4—0, 1—0—0,

జమీన్‌దారీ పద్ధతి రద్దు కావలెను.

నెల్లూరు న్యాయవాదుల చర్చల సారాంశాలు

(గతవారం కొనసాగింపు.)

ఆర్థిక చిక్కులు.

"గొప్ప భూస్వాములకంటె తక్కువ చిన్న చిన్న ఎస్టేట్లుగలవారిసంఖ్య అపారము. ఈ చిన్న ఎస్టేట్లను గవర్నమెంటులో కలుపుకొనదలచినచో, ఈ చిన్న భూస్వాములకు గవర్నమెంటువారు చెల్లించు ప్రతిఫలముగూడ కొద్దిమొత్తమైయుండును. కావున వారు తమకువచ్చు చిన్నమొత్తములు పారిశ్రామికసంస్థలలో పెట్టుబడిపెట్టి తమ లాభార్థమై వినియోగించుటకు చాలినంత మొత్తములుగానుండవు. పదరు మొత్తములను వారు దుర్వినియోగము చేయుదురు. లేక ఆపైరములలో తిరాయితీ హక్కులను కొనుగోలు చేయుదురు. అట్లు కొనుగోలు చేయకూడదని శాసించుట సాధ్యమా? సాధ్యముకానిచో మరల భూస్వాములు తిరస్తత్రియగుటయేకదా పర్యవసానము."

జంగారాజదారికిని మదరాసురాజదానికిని పరిస్థితులయందు భేదములున్నవి. భేదని చెప్పవీలులేదు. కాబట్టి జమీందారీపద్ధతిని రద్దుచేయనెంచుటలో అచ్చట పొడచూపు నష్టకష్టములన్నియు మనకిక్కడ పంభవింపకపోయినను, మనప్రయత్నమునకు పరితముగా ఆర్థికముగా సాంఘికముగా ఎన్నో ఇబ్బందులు తప్పకరాగలవు.

12. ఈ పైచెప్పిన విధముగా జమీనులను ఎస్టేట్లను కొనుగోలుచేయుపద్ధతి నవలంభించుచో మనలను ఎదుర్కొను అపాయములనుగురించి ఆలోచన చేయవలసియున్నది. స్థూలముగాచూచినప్పుడు జమీందారీపద్ధతిని రద్దుచేయుట తర్కసిద్ధమైయగపడును. నవి దాపిపంకగలు సాధకబాధకములు పైవివరించినట్లు పుట్టనున్నవికాగలవు.

13. కాబట్టి ప్రస్తుతమందు విధానములోగల లోపములను సవరణచేసి జమీందారుల ఎస్టేట్లను ఏలనుంచరాదు? అనువిషయమును మనము విమర్శచేయవలయును. ఈ క్రిందసూచించిన దశవిధసూచనల ప్రకారము జమీందారీచట్టమును సవరించినచో ప్రస్తుతము జమీందారీవిధానమున కానవచ్చులోపములు అదృశ్యము కాగలవని తోచుచున్నది. నిశ్చయముగా పోవునా లేదా? అనుప్రశ్నకు సమాధానము చదువరులే ఈయవలయును.

సర్వే - సెటిల్మెంటు.

14. పెక్కు ఎస్టేట్లలో జమీనురైతులకు తమ కయ్యల విస్తీర్ణమెంతైనది, ఆరయ్యలకు హద్దులేవైనది తెలియకుండుట సర్వసామాన్యవిషయము. తాము చెల్లించవలసిన పన్నుయొక్క తరము మొత్తము క్రమమైనదా కాదా అనువిషయముకూడ సంశయగ్రస్తమైయుండును. సర్వేచేయబడిన ఎస్టేట్లలో ఈ యిబ్బందులుగాని చిక్కులుగాని కానబడవు. విశాఖపట్టణ మండలములో మూడింట రెండుపాళ్లు జమీందారీ విధానమునకులోబడిన భూములున్నవి. ఆమండలములో విజయనగరసంస్థాన పరిపాలనముక్రింద నున్న ప్రదేశములలో రైతులు చాలమట్టుకు సుఖజీవనము చేయుచున్నట్లు కానవచ్చును. ఇతర సంస్థానములయందుండియొచ్చిన రైతులు ఈ విజయనగరం జమీందారీలోనుండు రైతులు తమ సంస్థానంవారిపై చేయు ఫిర్యాదులన్ని మిక్కిలి తక్కువ. ఈ విజయనగరంఎస్టేటు పైవపుటనలవలన చాలకాలమునుండి అవిచ్ఛిన్నముగా, మిక్కిలి సమర్థులైన గవర్నమెంటు అధికారులవలన ఇటీవలవరకు పరిపాలింపబడుచుండినది. ఆ సంస్థాన భూములన్నియు చక్కగా సర్వేచేయబడియున్నవి. భూముల శిస్తులు తరములు బాగుగా నిర్ణయింపబడియున్నవి. అందువలన విశాఖపట్టణ మండలములోని భూములకుండు శిస్తుల తరములకంటె తక్కువతరములు విజయనగర సంస్థానభూములకు నిర్ణయమైయున్నవి. వనతుల పరిసమానముగానుండునట్లు పోల్చిచూచుచో విజయనగర సంస్థానప్పుభూముల ఆమండలములోని ఇతరభూముల ధరలకంటె మంచిధరలు కలిగియున్నది. విజయనగర సంస్థానప్పురైతుల తమభూముల విస్తీర్ణమును గురించిగాని, హద్దులను గురించిగాని, శిస్తు అధికృతనుగురించిగాని మొరపెట్టుకున్నట్లు కానబడదు. ఈ సంస్థానవిషయము మిట్లున్నదని చెప్పితిమిగదా! ఇక బొబ్బిలిసంస్థానమునుగురించి పరామర్శింతము. బొబ్బిలిసంస్థాన భూములిప్పటికి సర్వేచేయబడినదేలేదు. శిస్తులతరములు శాశ్వతముగా నిశ్చయింపబడలేదు. బొబ్బిలిరైతులు కోర్టులకెక్కి ఎన్నడు వారిపరిస్థితిని విచారించచూతుముగదా, అతని యధీనములోనుండు భూముల విస్తీర్ణము ఎంతో నిర్ణయము కాబడియుండదు. హద్దులు సంశయాస్పదమైయుండును. అతడు చెల్లించవలసినశిస్తు, ఒరియా రైతులు చెల్లించు శిస్తుకంటె అధికముకాదుగాని, మిగత జమీనులలోని రైతులచెల్లించు శిస్తుకంటె మిక్కిలి యధికమని ఒప్పుకొనకవిధిలేదు. బొబ్బిలిరైతులు తమభూములు విక్రయించుచో వచ్చుధరను పోల్చిచూచినచో విజయనగర సంస్థానములోని భూములు విక్రయించగా వచ్చుధరకంటె చాలతక్కువ, బొబ్బిలి జమీనురైతుల వ్యాజ్యములకు కారణమువారి భూములు సర్వేచేయబడకపోవుటయు. శిస్తు తరములు నిర్ణయముకాకపోవుటయు విశాఖపట్టణముజిల్లా కోర్టు రికార్డులు పరామర్శించినచో ఇట్టి యుదాహరణము లెన్నియేని చెప్పవచ్చును. "కోటవురట్ల" ఎస్టేటు ఒక మంచి వుదాహరణము. ఈ ఎస్టేటు ఎడతెగని పాడు వ్యాజ్యములకు పుట్టినిల్లు. ప్రతివ్యాజ్యము హైకోర్టు కెక్కిగాని శాంతింపదు. సర్వే సెటిల్మెంటులు లేకపోవుటవలన కలిగినచిక్కులే వీటికి కారణములని స్పష్టమగుటకు ఆదాలత రికార్డులే సాక్ష్యము. ఈ 'కోటవురట్ల' రైతులు "మా యధీనములోనున్న భూములను సర్వేచేయించి సెటిల్మెంటు ఏర్పాటుచేసినచో ఎక్కువశిస్తు చెల్లించుటకు సైతము మేము సిద్ధపడియున్నాము - ఎస్టేటుమీద మేముకోరు పరిహారములను వదలుకొందుము" అని మొరపెట్టుకొనుట ఎన్నోపర్యాయములు జరిగినది. ఒక జిల్లాజడ్జీగారు ఈరైతుల కోరికను నెరవేర్చునిమిత్తము, అవేగా అఎస్టేటుకు సర్వే సెటిల్మెంట్లు యేర్పాటుచేయించుటకు ద్రవ్యముసేకరించి ఒక పెద్దమొత్తము జమచేయించి పెట్టెను, కాని ఆజిల్లానుండి వారు బదలాయింపు కాబడులోపల తనయభీష్టము సఫలమొనర్ప లేకపోయెను. ఇప్పటి జమీందారీచట్టము (ఎస్టేట్సు ల్యాండుఆక్టు) క్రింద, జమీందారీ భూములను సర్వే సెటిల్మెంటు చేయవలసినదని విధిగా ఉత్తర్వుచేయవచ్చును. ఈ యధికారమును సర్వసాధారణముగా చలామణిచేసినచో జమీనురైతు అనుభవించు చిక్కులలో మూడుపాళ్లు అదృశ్యమైపోవుననుటకు సందేహములేదు. ఈ సందర్భమున సూచింపవలసిన విషయమొకటికలదు. రివిన్యూబోర్డువారు సర్వే చేయించుటకును సెటిల్మెంటు ఏర్పాటుచేయించుటకును విధించుఖర్చు అత్యధికముగానుండుట కోచనీయము. దీనికగు మొత్తమునుతగ్గించి, సర్వే చేయువిధానము చౌకపరచి, అన్ని ఎస్టేట్లను నిష్కర్షగా సర్వేచేయించి సెటిల్మెంటు ఏర్పాటుచేయించినచో జమీనురైతుల కష్టములు చాలమట్టుకు నివారణయగును. జమీన్‌దారీ విధానమును రద్దుచేసి, మేల్వారమును అమ్మి రైతువారీభూములలో జమీన్‌దారీభూములను కలుపు నుద్దేశమున్నను సర్వేచేయుటమాత్రము అత్యవసరమనుట నిస్సంశయము.

15. ఈప్రకారము చేసినయెడల మన రాష్ట్రప్రధాని హృదయమున కత్యంతప్రీతిపాత్రమైన జమీనురైతుల క్షేమమును సాధింపగలిగినవారమగుదుము. ఎస్టేట్లను పరిపాలించుటలో జమీన్‌దారులు చేయుచున్న అవకతవకలు, వీటి పారుదల విషయమున వీరు చూపుఅశ్రద్ధ, రైతులరక్తమాంసములను పీల్చి పిప్పిచేయుచున్న రుసుములు మేరలు, యిట్టి సందర్భములన్నియు గమనించి, చేయదగిన మినహాయింపులుచేసి సెటిల్మెంటును ఏర్పాటుచేయవలసియుండును. ఇట్టి మినహాయింపులుచేసి, పరుంబడిలో నూటికి సరాసరి ఎంతమాత్రము శిస్తు నిర్ణయించ

(కొరవ 4 వ పేజిలో—)



ఈమె తన తలచమురుకూ, అభ్యంగన స్నానమునకూ ఈ తైలమునే వాడుచున్నది.

ఈమె అందరికి చెప్పునది ఏమిటి? ఈ తైలము వలన నాకు తలపోటు, తలనొప్పి, కండ్లు మంట, వెంట్రుకలు రాలుట ఇలాటి వ్యాధులు మాయమైపోయి నెమ్మదిగా వున్నాను. ఈదినమే ఒక బుడ్డి తైలమును వాడుడు.

నూరు మందులకన్న ఒక బుడ్డి తైలము శ్రేష్ఠము.

స్టాకిస్టు:—

Dr. K. సుబ్బరామయ్య L. M. P. కావలి.

సి. సుబ్బరావు & Sons ట్రంకురోడ్డు - నెల్లూరు.

క్రిష్టా & Sons కర్నూలు.

తయారు చేయువారు:—

RATAN MISRI DEPOT, BANGALORE CITY



బిటా కేఫిన్

తలనొప్పి మాత్రలు

అన్ని నొప్పులను, జ్వరములను కుదుర్చును.

తలనొప్పి, పంటినొప్పి, కాళ్లనొప్పి, నిద్రలేకుండుట, కీళ్లనొప్పులు, మలేరియా, స్త్రీల బహిష్టునొప్పులు, అలసట, వగైరా అన్నిటికి గ్యారంటీగా పనిచేయును. వాడుకొను విధము పొట్లములో నుండును.

పొట్లం 3 మాత్రలు 1 అణా.



బిటాలాక్స్

(చాకులెట్టు భేదిమాత్రలు)

సుఖవిరేచనౌషధము

ఇది చాక్‌లెట్ భేదిమాత్రలు, సుఖవిరేచనము కలిగించి మలబద్ధమును పోగొట్టి మంచి జీర్ణశక్తి నిచ్చును.

పొట్లం 2 బిళ్లలు 1 అణా.

అన్నిచోట్ల దొరకును.

తయారుచేయువారు

BOMBAY TABLET MFG. & CO.,
P. O. Box 2092, BOMBAY.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును

డాక్టర్ పిల్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,

11, దక్షిణమాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి :	తిరుచినాపల్లి బ్రాంచి :
7, సారంగపాణికోవిల, తూర్పువీధి.	16, పుగళియప్పిళ్లెవీధి, తెన్నూరు. P. O.

అన్ని మందులషాపులలోను దొరకును.

నెల్లూరు జిల్లాకోర్టులో

O. P. No. 100 OF 46.

మాకాని నారాయణస్వామి — పిటిషనరు.

1. మహిమలూరు మాణిక్యమ్మ } రెస్పాండెంట్లు
2. ,, మునెమ్మ

పై నెంబరువ పిటిషనరు నాయుడుపేట కాపురస్తుడు లేటు మహిమలూరు సుబ్బరత్నం ఆచారి పురప్ సుబ్బరత్నం ఆస్తుదికి చెందవలసిన బాకీలను వసూలువలచు కొనుటకు తనకు సర్టిఫికేటు యివ్వమని పిటిషను దాఖలుచేసియున్నారు. సదరు పిటీషను హియరింగు నిమిత్తం తే 8-10-46 దికి వాయిదా వేయబడియున్నది. ఆక్షేపించదలచినవారు ఆరోజున 10 గంటకు హాజరై పై కోర్టులో మనవిచేసుకోవచ్చును.

స్వాతి పురుషోత్తమరావు,
పిటిషనరు తరఫు అడ్వకేట్.

పక్షవాతమునకు

PARALYSIS CURE (Regd)

మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అవ్యాధి బాధమంది మిమ్ము విముక్తులచేస్తుంది. దిగులు పడనవసరంలేదు. వారం మందు రు 7—0—0.

డాక్టరు బొమ్మా కేశవులు

(పక్షవాత స్పెషలిస్టు) - నెల్లూరు.

జీవమిత్ర సీసా 1-3 రు. 1—8—0

పల్చనైన యింద్రియమును గట్టిపర్చి బలము కాంతి వీర్యవృద్ధి సంభోగశక్తి నిచ్చును.

యస్. వి. శాస్త్రి అండ్ కో,

ముప్పవరం, పెదచేపిపోను, (వయా) ఒంగోలు.

ఏమండీ!

సీత:— సోదరా, శ్రేష్టమయినవి, చేతితో నడకినవి ప్రింటుచీరెలు-జాకెట్‌పీసులు యెక్కడ చిక్కును!

రామ:—యిన్నాళ్లుగా నీకు తెలియదా చెల్లీ! — అయ్యో, రకరకాల పట్టుచీరెలు, నీవు యేది కోరుతావో అది భారతిమార్టు 39 ట్రంకురోడ్డు-నెల్లూరు. మద్రాస్ హెడ్డాఫీసు 364 యస్‌ప్లనేడులోను పట్టుకవస్తాను.

సీత:— అవును-అవును భారతిమార్టు, నాకు జ్ఞాపకం వస్తున్నది. పోయిరాండి.

భారతిమార్టు	భారతిమార్టు
39 ట్రంకురోడ్డు,	364 యస్‌ప్లనేడు,
నెల్లూరు.	మద్రాసు.

విటా - అశోక

స్త్రీలపాలిటి వరప్రసాదిని

శ్వేత రక్తప్రదరములు, ఋతుశూల, ఋతుబద్ధము, నడుమునొప్పి, నిద్రలేకుండుట బలహీనము, మొదలగు గర్భాశయవ్యాధుల పోగొట్టి టానిక్కుగా పనిచేయును.

వెల సీసా రు 2—8—0.

సి. ఆర్. గోపాల్ బ్రదర్స్

ట్రంకురోడ్డు-నెల్లూరు.

కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరును మీ సహవాసులును ఆనందమునొందుదు.

సువాసన నొసగుటయందు అసమాన ప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేరుమాలుపై చల్లుకొనినచో చుట్టుప్రక్కలనెల్ల ఘుమ ఘుమ మనోహర వాసనను వెదజల్లును.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

Agents:—Anglo-Indian Drug & Chemical Co. BOMBAY 2.

లోకాభిరామాయణం

* కమ్యూనిస్టుల భరతం పడతారా ?

* మన తాళ్లతెంచిన సొమ్ము స్టర్లింగ్ నిల్వ.

* క్విట్ ఆసియా నోటీసు అందుకో.

—పండి జగన్నాథం

కమ్యూనిస్టుపార్టీని వెలివేస్తారా? భారత కమ్యూనిస్టుల భరతం పడతారా? వగసాధిస్తారా? కాంగ్రెసును వదాయి సర్కార్ 'అరణ్యాలపాలు' చేసినపుడు, స్వేచ్ఛను సంపాదించుకున్న 'వందమాంగదళ' చర్యలకు శిక్షవిధిస్తారా? అదింగాయితు ఎన్నికలలో, తదుపరి రాష్ట్రాలలో అవిధ్వంసకులుగా వించేవిష్రచారానికి, ఘోరమైనచర్యలకు శిక్షలేవా?

అదికాదు అసలువిషయం. భారత కమ్యూనిస్టుపార్టీ భారత దేశీయ పార్టీకాదని పోయినందుకు మా తలమే నిషేధం. శిక్ష కాదు. రౌడీలను నిషేధించము. లోకజాదిస్తే, దానిని తెగవేస్తాము. అంతే. మరి ఈనిషేధం ఎందుకు?

ఎందుకంటే, కమ్యూనిస్ట్‌పార్టీ నేటి స్వభావం నగ్నంగా ప్రత్యక్షంకాగా, అదికేవలం సి.ఐ.డి. పార్టీ అని తేలిపోయింది. దేశానికి అది ద్రోహం చేస్తే సరవాలేదు. పితృభూమియైన సోవియట్‌రష్యా నిమిత్తం మాతృభూమి కుత్తుక నులిమివేయవచ్చు. అట్టిచర్య కాంగ్రెస్ల విషయంలో తప్పిదంకాదు. అంతర్జాతీయ విప్లవానికి దోహదం!

ప్రపంచంలో ఏదేశంలో ఇట్టి సి. ఐ. డి. పార్టీ వేరొకటిలేదు. మధ్యప్రాచ్యంలో కమ్యూనిస్టుల హడావిడి ఇటీవల అధికమైనది. సోషలిజముకు సుముఖతచూపిస్తూ, కార్మిక-కర్షక సౌఖ్యజీవన ప్రణాళికలను ఆవిష్కరిస్తూ, కమ్యూనిజం దారినుండి సంరక్షించుకోవలెనని మధ్యప్రాచ్య ముస్లింరాజ్యాలు తీవ్రంగా కృషిసాగిస్తున్నవి.

ఇస్లాం ఉపదేశాలకు కమ్యూనిజముకు ఎంత దూరమున్నది? దాని బాధలేకుండా ఇస్లాం ప్రబలంగా వుండేదెలాగు. అన్యత్రా దానిసారాంశాన్ని సిద్ధించుకోగలరా? అనే విషయముల ఈజిప్టులోని సుప్రసిద్ధ అల్‌అజార్ విశ్వవిద్యాలయ విజ్ఞులో చర్చనీయాంశమైనది.

ఈజిప్టురాజు వరూక్‌సాహెబ్ ఇంగ్లాండునుండి 24 గంటలలో బెవెరిడ్జ్ ప్రణాళికను విమానటపాలో తెప్పించుకునిచదివి, తన ఎస్టేట్లలోని కార్మికులఎడల ఆప్రణాళికలోని ముఖ్యాంశములను కొన్నిటిని తక్షణం అమలుపరింపజేసెనట.

టర్కీ- పర్షియా, ఈజిప్టు, అరేబియా రాజ్యాలన్నీ 'ఎడవురుగులంను నాశనంజేయ సంకల్పించినవి. భారతదేశం వాటికి మార్గదర్శకమవునా?

త్రైలోక్యమాయ మాయ. అందులో బ్రిటిష్ టక్కరితనం చెప్పనక్కరలేదు. ఒక్కదెబ్బతో రెండుపక్షులను కొట్టాలని బ్రిటిష్ ప్రయత్నం.

మనకు బ్రిటిష్ స్టర్లింగ్ నిల్వబాకీ 135 కోట్ల పౌనులు అనగా కనీసం 1350 కోట్ల రూపాయలు. మధ్యప్రాచ్యంలోని ఈజిప్టు వగైరాలకు కనీసం 2000 కోట్ల రూపాయలు బాకీ. ఈ బాకీలను ఇప్పుడే తీర్చలేమని బ్రిటిష్‌వారన్నారు. ఐతే నూటికి రెండున్నర వడ్డీకోరినాము. బ్రిటనుకు అది ఇష్టంలేదు.

అందుచేత అర్థంలేనిదేశాన్ని లోగట్టువిని, నూటికి అర్థరూపాయి వడ్డీకి అది ఒప్పుకునేటట్లుగా బ్రిటిష్-అర్జెంటైనా ఒప్పందం కుదిరింది. అంతేగాక, ఫ్రాన్సు బాకీమీదకూడా అంతేవడ్డీని స్వీకరించడానికి బ్రిటన్ అంగీకరించింది.

అర్జంటైనాకు బ్రిటిష్‌బాకీ 130 కోట్ల రూపాయలు ఫ్రాన్సు బ్రిటనుకు 100 కోట్ల రూపాయలు బాకీపడింది (సులభంగా తెలిసేటందుకు లెక్క-అంతా రూపాయలకు తెచ్చినాము). ఈస్వల్పమొత్తాలకు ఇచ్చే వడ్డీరేటే ఇండియా - ఈజిప్టుదేశాలు స్వీకరించాలని బ్రిటన్ వాదించబోతుంది.

ఐతే కెనడా-అమెరికా దేశాలిచ్చిన ఋణానికి నూటికి రెండున్నర బ్రిటన్ ఎందుకిస్తున్నది? దానికి బ్రిటిష్ జవాబు: 'కెనడా ఇచ్చింది కొత్తరుణం. ఇండియా, ఈజిప్టులకు పాతబాకీబాపతుసొమ్ము. యుద్ధంసొమ్ముకు అంతవడ్డీయా?'

యుద్ధంసొమ్ము అంటే బెంగాల్ కరువుసొమ్ము. మన గిరాకీ ధరలసొమ్ము. మనతాళ్లు పుటుక్కున తెంచినసొమ్ము.

పల్లెటూళ్లు

రంగాఅనుచరులం.

మా నెల్లూరుజిల్లా ఉదయగిరి తాలూకాలో కొంతమంది స్వార్థులు మేము రంగా, ప్రకాశంగార్లకు వ్యతిరేకమని అనవసరంగా ప్రచారంచేస్తున్నారు. ఇదంతా శుద్ధఅబద్ధం. అసలు యీఅబద్ధప్రచారం మీరు నమ్ముతారని మాకునమ్మకంలేదు. అయినా సందేహనివారణార్థం ఒకమాట.

వత్తిపాటి వెంగయ్య. గురిజాల వెంకట్రామయ్య. కాకన వెంకటరెడ్డి. చనెంకుల నరసింహం.

ఉలవపాడు.

మావూరి గుత్తలకోటాదారులు తమకోటాలు తెచ్చుకొనుటకు 10 తేది శింగరాయకొండకుపోతే వారికి 4 గిలాలు యిస్తేనేగాని యివ్వనన్నారు. ఒప్పుకోకపోతే సాయంత్రందాక కూరనేసియుద్చారట. బహు బాగుంది వ్యవహారం!

—గ్రామకాంగ్రెస్

వజ్రపుకొత్తూరు.

కాంగ్రెస్‌సంఘ ఎన్నికలుజరిగినవి. అధ్యక్షులు. శివన్నారాయణ, కార్యదర్శి: వరదరాజులుగారలు.

* * *

కలకత్తా కల్లోలాలసందర్భంలో వెయ్యిమంది యిక్కడకు పారివచ్చారు. వారికి ఏఆధారములేదు. వారిని డిసెంబరుదాక పోషించాలని, వారికి దుస్తులు యిప్పించాలని లెక్కలితాలూకా కాంగ్రెస్‌సంఘం వారు తీర్మానించారు.

—కార్యదర్శి

కుల్లూరు

మా ఐడయ్యోరు దేశభక్త రామకృష్ణయ్య మంచివారు. పెద్దోళ్ళు సమయమువుల సన్మానపద్యరత్నాల్లోని ఒకవాంఛ.

వ్యక్తినెందుమైత్రి వేర్పాటుకతమున
నెడపుకతనవిన్నిహితమె యెరుగు
గాన పీడుకోలు గావించితిమిమైత్రి

—మల్లయ్య

సిద్ధిపురం

8 తేది తహసీల్‌దారువచ్చి సలపెట్టి విలేజికమిటీ మెంబర్లును ఎన్నుకున్నారు, మంగళపూడి వెంకురెడ్డి, నందూరు సుబ్బారెడ్డి, షేక్ ఖాసింసాహెబ్, వరుగూరు శీతయ్య, మనుబోలు నాగయ్యగార్లు.

—రమేజానాయుడు.

* * *

మాకు రంజాకాకు యిస్తానన్న చెక్కెర ఇంకా యివ్వలేదు, రంజాన్ యింకా యిరక్కుతకురాలేదా?

—ఖాసింబాషా.

పొదిలి.

16 తేదిన తాలూకా కాంగ్రెస్‌కమిటీ ఎన్నిక జరిగింది. పింగళి వెంకటసుబ్బయ్య, మల్లికార్జునరావుగార్లు అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకోబడిరి.

—శర్మ.

సర్వేపల్లి

అగ్నిద్రావకాన్ని పీకలలోకలిపి శనగపుణుకని అమ్ముతున్నారు. దాన్ని సేవించడంవల్ల తేటపోనికోగలొస్తని అధికారులే దీనిఅంతు కనుక్కుంటే బాగుంటుంది.

—కారణ్యశెట్టి.

రోగదు. బ్రిటనుకు ఇతరదేశాలు బాకీపడివుండగా కొత్త, పాత ఋణముల ప్రసక్తిలాగా, బ్రిటిష్‌వారు దానిని ఎంతమాత్రం లెక్క-జేయలేదు.

'పిషునేర్పిన విద్యయేదొరా!' అని భారత ప్రతినిధులు అంతర్జాతీయ సభలలో బ్రిటన్‌కు ఎదురుచెప్పకతప్పదు.

బ్రిటిషునాలుగుపక్షాలకు ప్రయోగంసాగించడం పూర్తిఅయినాకా బ్రిటన్‌కు ఉరటవచ్చింది. స్టర్లింగ్ నిల్వలను సగానికి సగం కోయిస్తాయిగాక!

ఆసియాదేశాలసభ తారీకు సమీపిస్తున్నది. నెహ్రూవంటివారి పిలుపులతో. పెద్దముత్తైదువ సరోజినిదేవి భారతీదేవి అక్కచెల్లెండ్రను పేరంటానికి పిల్చింది. సామ్రాజ్యవాదమా, కోటీనుఅందుకో, క్విట్ ఆసియా!

నెల్లూరు ముచ్చట్లు

జిల్లాకాంగ్రెసు ఎన్నికలు

గతనెల 10 తేది కావలిలో జరిగిన జిల్లా కాంగ్రెసు ఎన్నికలు ఎలెక్షన్ ట్రిబ్యూనల్ వారు పూర్తిగా రద్దుచేసినట్లు తెలుస్తున్నది. ఇది కేవలం అక్రమం. ఒకవేళ నిబంధనలకు తప్పు అర్థం చేసినావాయందు సెక్రటరీం. కమిటీ సభ్యుల ఎన్నికలు రద్దుచేయవచ్చునేగాని. అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎన్నికలుగూడా రద్దుచేయడం అన్యాయం. కాని, పత్రికవార్తలేగాని ఇంతవరకు వివరాలు తెలియలేదు.

నాటకాలు

23 తేది "పాండవోద్యోగవిజయం" నాటక మెట్లున్నా కలెక్షన్‌మాత్రం తక్కువగావున్నది. నకలు మందులు జాచి మోసపోకుడు అన్నట్లు నాటకాల్లోగూడ నకలు తక్కువవచ్చి అవలు మంకులిపేకు పంపెడుతున్నారని ఒక కింవదంతి. ఆగస్టు 20 తేది "వెంకటేశ్వరమహాత్మ్యం"ములో వచ్చిన పంచాంగం, మొన్నటి వుద్యోగంలో వచ్చినపంచాంగం, ఇవి విష్ణుగర్తి పంచాంగంగాదట, ఇది నకలు పంచాంగము. అంటే పంచాంగం వెంకటావారిని తెచ్చి సంగీత విద్వాన్ పంచాంగం వెంకటరామానుజాచార్యుల్ క్రింద మారుస్తున్నారన్నమాట. అంటే తలకాయలు మార్చడమని ఇంగ్లీషర్థం. ఇకముందైనా పంచాంగం, వురిపాటి, అవి ఇంటిపేర్లు చెప్పి వదలిపెట్టకుండా, జానియర్లో, సీనియర్లో పూర్తిపేర్లు చెప్తేబాగుంటుంది.

కుంభకోణం.

నామినేషను జిల్లాబోర్డు అధ్యక్షులు కొన్ని ప్రత్యేక నియోజకవర్గాలను తారుమారుచేయమని ఒక ప్రపోజలు పంపారట. సూలూరుపేట క్రైస్తవసీటును గూడూరుకు మార్చమని. గూడూరు ముస్లింసీటును పొదలకూరుకుమార్చమని, రాపూరు మహిళాసీటును సూళ్లూరుపేటకు మార్చమని వ్రాశారట. యిది అవ్యక్తవు సంహా. క్రైస్తవసీటును గూడూరుకు మార్చడం ఒకవేళ సబబేమో; గూడూరు ముస్లింసీటును అసలు సాహెబులు లేరుగదా—రాపు సాహెబులుగూడలేని పొదలకూరుకు మార్చమనడం కేవలం అన్యాయం. ఒకవేళ మారిస్తే రాపూరికి మార్చవచ్చుగాని పొదలకూరుకు మార్చడం తగదు. స్త్రీ సీటును సూళ్లూరుపేటకంటె కోవూరుకు మార్చడం సబబుగావుంటుంది.

అసలు యేమాట చెప్పడానికిగాని ఈ జస్టిసుప్రెసిడెంటుకు యేమి అధికారమున్నది అంటా?

అధికారవర్గం.

వక్కలంకయిలా స్పెషలుగావుండిన మన ఆనం రంగారెడ్డిగారిని బళ్ళారికి బంపాలనట్టుకొనేలాలకు మార్చివారట. యిది మంచి పెంక్షనే.

ఇక్కడ డి ప్టై. యస్. పి. గా వుండిన యన్. వెంకటేశ్వరరావుగారిని అంధాలంకా డి ప్టై.యస్.పి.గా వేసినారట. ఇంతమెత్తని అధికార్లు పనికివస్తారాఅని నాఅనుమానం.

బ్రాహ్మణేతరుడుఅనే అభ్యంతరం లేకపోతే వెంకయ్యనాయుడు ఒకజవాబుదారీపోస్టుకు క్షేమంగ్గా పనికివస్తాడంటాను.

ఇదివరకు 8 మంది స్త్రీష్టులఆఫీసర్లని సర్కిపై చేశానే అందులోనుండి ఒకవ్యక్తిపేరు విత్రిడాచేసుకుంటున్నాము. ఆవ్యక్తి ఎవరో తెలుసుకోండిచూద్దాం!

గుర్తుసంపకం.

4 వేల కార్డులున్న ముస్లిములకు రంజాకాకు 65 సీట్లున్నా. 22 వేల కార్డులుండే హిందువులకు 35 సీట్లున్నా పంపకానికి నిర్ణయింపబడినవంటాడు ఒక విలేఖరి—

ఏలసైతే అది ఖాయిదే ఆజాంహాలుం. గవ్‌ధిఫ్.

గాంధిజయంతి

ఈనెల 22 నుండి 2 తేదివరకు కాంగ్రెసువాదులందరూ గాంభీర్యంగా పరిగణించి ఎల్లెడ నిర్మాణ కార్యక్రమం కొనసాగించవలెను. జిల్లాకాంగ్రెసు సభ్యులంతా అప్రకారం ప్రచారంగూడ చేయవలెనని ఆ. రా. కాం. కోరుచున్నది.

హరిజనప్రవేశము.

సూళ్లూర్పేట వేణుగోపాలస్వామివారి దేవాలయములో 2 తేది గాంధిజయంతి రోజున దేవాలయాల మంత్రి కోటిరెడ్డిగారి సమక్షమున హరిజనప్రవేశం జరుగుతుంది.

* * *

6 తేది లోపుగ రంగనాయకుల దేవాలయంలో నికి హరిజనప్రవేశానికి అనుమతి నివ్వకపోతే నిరశనవ్రతం సాగిస్తామని వెంకటగిరి జగన్నాథసింగు, గుజ్జల వెంకట్రామయ్యగార్లు ప్రకటిస్తున్నారు.

పోటీ పందెములు

దుర్భా కమలాకరరావు. ఆనం సుందరరామిరెడ్డి మెమోరియల్ టూర్నమెంటు గతవారం జరిగాయి. ఇతరజిల్లాలనుండిగూడ పందెగాళ్ళొచ్చారు. వారం రోజులు వుత్సాహంగా జరిగింది. 21 తేది సూచరెంటు బాలకృష్ణయ్యశెట్టి అధ్యక్షాన వారిసతీమణి విజేతలకు బహుమానాల పంచింది. కాలేజీవుపన్యాసకుల నాదార్‌గారు యీపందెములు దేహంతోగాక మానసిక వికాసాన్ని కలిగిస్తుందన్నారు. అంతేగాదు రాజకీయ ఐక్యతకుగూడ యీఆటలే సాధనభూతమన్నారు మూపరెంటుగారు సభను సమాప్తిచేస్తూ.

హిందుమహాసభ పోటీపందెములు.

26 తేదినుండి నె. జి. హి. దూమహాసభ అధ్యక్ష్యాన వి ఆర్. కాలేజీ మైదానంలో ఆటలు, పాటలు పోటీపందెములు జరుగును. ఇందులో విజేతలకు బహుమతులిస్తారు. ప్రవేశరుసుము వగైరాలు వారి ఆఫీసు ‘—

జిల్లాబోర్డు మీటింగు

అమావాస్య అపరాహ్ణంనాడు జరిగింది. ఈ నామినేషన్ బోర్డుహయాంలో జరిగిన ఘనకార్యాలన్నిటిని కార్యదర్శి ఒకమాటు సమీక్షచేశారు. ప్రభుత్వం సహాయంపరాకరించినా నిర్బంధ ప్రాథమికవిద్య చిన్నచిన్నరోడ్ల నిర్మాణం. ఏరుదాటను 3 పడవల కొనుగోలు వగైరాపనులు చేయడంతో మనమేమీ సిలెక్షన్‌బోర్డుకు తీసిపోలేదని ప్రెసిడెంటుగారు మురిసిపొయ్యారు. అభ్బాయినాయుడుగారు యింతా మనం ప్రెసిడెంటుకు కృతజ్ఞత తెల్పలేదే అనేటప్పటికి ఓహో యింకా ఒకమీటింగువున్నదిఆ నేప్రసక్తి వచ్చింది. అక్టోబరు తే 24 దికి వాయిదా వేశారు.

అవి - ఇవి

మూలపేట రైస్‌మిల్లు. యీదౌర్భాగ్యపుదినాల్లో బియ్యాన్ని గుటకాయిస్వాహా అని మింగుతున్నదంటనే! కబడార్!!

* * *

నెల్లూరు బస్సుపనివారల వివాదానికి మధ్యవర్తి చేసిన తీర్పుకు యిరుపక్షాలూ బద్ధులుకావాలని మద్రాసుప్రభుత్వం వుత్తరువుచేసింది.

* * *

హరిజనులకు రేషనుషాపులు యిక వారి వాడలోనే యేర్పాటవుతవి.

* * *

ఫలోక్తులతో స్వర్ణాన్నలంకరించిన దబ్బపీళ్లశెట్టిగారి అల్లుడు పొత్తూరు లక్ష్మయ్యశెట్టిగారి షావును 21 తేది జనసర్కిల్‌సోదా చేయగా దాగుకొనివుండిన 52 టవలుటిన్నుదప్పాలు బొటికినవి. బుద్ధిపూర్వకముగా చేసినదేదియూ నేరముకాదని పీనల్‌కోడ్డును సవరిస్తే యిట్టివి నేరాలక్రిందకురావు.

• • •

రంగనాయకులపేట గోపురం వీథిలోని సత్రం దుర్వినియోగమవుతున్నదని 21 తేది కనిపెట్టిన మా విలేఖరి చెప్తున్నారు. వెలంపల్లి పంచయ్య కాదంటారా? రమ్మను రుజువుకు!

• • •

కావలి-బుచ్చి,బస్సుక్రింద సైకిలుమీదనడుస్తున్న ఒకక్లీనరుపడ్డాడు కావలిలో. ఆబస్సునడిగితే బ్రేకులులేనందున ప్రమాదంజరిగిందంటుందట. ఆతను బ్రతికితే పునర్జన్మే.

• • •

సుదర్శనమ్మ మహిళాసభఅనే శేటీవ్స్లబ్బును లేబరు హాస్టల్‌కివ్వమని నెల్లూరు తహసిలుదారు అడుగుచున్నారు. అట్లిబ్బు నడగకపోతే మతవిచక్షణలేని ఆన గృహదేవతాన్నే యివ్వరాదాపాపము!

రంధ్రాన్వేషి *

నెల్లూరు ఎలెక్ట్రిక్ కంపెనీ.

స్థితి చాలాఘోరంగావున్నదని చారీ చారిమిత్రులే అంటారు. లాభాలనంచి పెట్టుకంపెనీయం మీదప్రసక్తిగాదు. కాని జిల్లాబోర్డుతరపువారియ్యే డైరెక్టర్లుగూడ ఉదకమండలంలో ఒక డిన్నర్ మీటింగుతో చారీవారికి తథాస్తుఅంటున్నారు. ఈ విషయంలోమాత్రం ప్రజాప్రతినిధులు జోక్యంకలిగించు కోవలసివున్నది.

అది పోనివ్వు. వీధులవెలుతురు చాలడంలేదు. నిర్జనులజయిన వాడేఎందుకులవేస్తున్నారో వేదో చూచేదిక్కేలేదు. వెలగటం దీపాల దయాదాక్షిణ్యాలపై వున్నది. నెంకు నగండినాలలో మిషనో - లైనో - ఫ్యూజో ఫెయిల్ అవుతుంది. ఒకనాడు 8-కి, మరియొకనాడు 10-కి దీపాలు ఆరిపోతవి. ఇక రేట్లా? కండ్లుతిరిగిపోతున్నవి.

యుద్ధం పోయినతర్వాత కొత్తకనెక్షనులకు వందలాది దరఖాస్తులువచ్చినవి. దానిలో కంపెనీవారు ఏరియున్నారట! దీనికి ఏవిధానాన్ని అవలంబిస్తున్నారోగాని అంతా అరాచకంగావున్నది. యెన్ని దినాలనాడో అర్జీపెట్టుకొన్నవారికి దిక్కులేదు. కాని మధ్య ఎవరికో - అభిమానులఇండ్లలో ఉన్నట్లుండి బల్బు మెరుస్తుంది.

దరఖాస్తులనంబర్ చేసేదాంట్లో మునిసిపాలిటీకి జోక్యంవుంటే యీ అన్యాయాలు జరుగవనుకొంటా.

నెల్లూరు - కడప జిల్లాలకుగా నాయుడుపేటలో ఫర్‌మార్ స్టేషన్ కడుతారని పార్లమెంటరి సెక్రటరి రాఘవయ్యఅన్నారు. ఆయనవున్యాసాన్నా నెల్లూరు లైటింగు ప్రభుత్వాధీనంఅయితే అదే పదివేలు.

ఈలోపల షేర్‌హోల్డర్లుగూడ కొంత విద్రలేస్తే మేలు!

రాజాగారికళాశాలలో పాకిస్థాన్.

కళాశాలలోవుండే 800 మంది విద్యార్థులలో 40 మంది మహమ్మదీయులు. ఇన్నిఏండ్లుగా అందరితో సమానంగా 10 గంటలకు కాలేజీకి వచ్చేవాండ్లు. ఇప్పుడు 10 గంటలు నమాజుసమయంకాబట్టి క్లాసుల టైం మార్చమని ఒక డైరెక్టుఆక్షన్‌నోటీసు యిచ్చినారు. ఇది ఇంతవరకు పిరాష్ట్రంలోగాని ఏవిద్యాసంస్థలోగాని కోరబడలేదు అనలుపాకిస్థానీయులకంటె నెల్లూరువారే పాకిస్థానంటే పడిచచ్చేటట్లున్నది.

శరీర వ్యాయామా ధ్యాపకులు కురుచని, దొరని, ఒకసాహెబ్‌కుర్రవానిని అస్థానే నియమించినారు. సుందరరాజారావుగారిని కాలేజిడబ్బుతో ట్రెయినింగుకు పంపినవారు దానివుండిన మనిషి యిప్పుడు చాలకపోయినాడంటే నవ్వువస్తున్నది. —— —హరికుడు.

ప్రకాశంపంతులుగారు 20 తేదిన తెలుగులో ఖాదీ, గ్రామ పునర్నిర్మాణములమీద రేడియోప్రసంగం చేస్తారు.

చరఖాసంఘం-గాంధిజయంతికి ఖద్దరు తగ్గింపుధరలు

శ్రీ గాంధీమహాత్ముని 78వ జయంతి వారములో అఖిలభారత చరఖాసంఘమువారు తే 6-10-46 దిన పురమందిరమున అఖండసూత్రయజ్ఞము వడకు పోటీలు జరిపెదరు. సుహృద్భావంతో యెల్లరువిచ్చేసి శ్రీ మహాత్మునికి నూలు, రొఖ కానుకలు—బహుమతుల బహూకరణ నిమిత్తము విరాళములు యిచ్చి కార్యక్రమమును జయప్రదమొనరించ ప్రార్థన.

గమనిక:- 1-10-46 తేదినుండి 10-10-46 తేదివరకు రు 1కి 0-1-0 అణా తగ్గించి ఖదరు విక్రయించబడును. అ. భా. చ. సం. నెల్లూరు

గూడూరులో ఇండ్లస్థలము అమ్మకము.

*

1 ఎకరా విస్తీర్ణము: సబ్‌కలెక్టర్ బంగళాకున్ను గవర్నమెంటు పింగాణీ ఫ్యాక్టరీకున్ను దగ్గర ఒక అంకణము 80 రూ॥ పైన Offers (ఆఫర్స్) మాత్రమే ఆలోచించబడును.

కె. యస్. మొదలియార్, అడ్వకేటు.
4 న్యూస్ట్రీట్, రంగనాథపురం
చెట్‌పట్ - మద్రాసు.

సమాలోచనము.

(2 వ పేజి తరువాయి)

రష్యా, ఇంగ్లండు అమెరికాలుచేసే యత్నాలన్నీ తన్ను అణచవేసేనవేవనిష్టూ బాల్కనుదేశాలలో తన పలుకుబడిని పెంచుకొంటు, జర్మనీలో తనవిధానాల ప్రవేశపెట్టుతున్నది. ఇంగ్లండుకు మాయల్, అమెరికాకు పనామాకాలువవలెనే తనకు డార్డనల్సు జలసంధిలో అధికారంకావలెనంటున్నది. ఇరాన్ ఇరాకులలో దొరతనగలిగించుకొంటున్నది. అమెరికా ఆటంబాంబును ప్రతిఘటించను కాస్‌మిక్‌రే (సూర్యమండల ప్రచండకిరణము) ని స్వాధీనంచేసుకొని ఆటంబాంబును నిర్వీర్యంచేయగలిగిన ప్రళయశస్త్రం నిర్మిస్తున్నది.

వివిధదేశాలు సైన్య నావికా వైమానిక బలాలు యుద్ధకాలంలో వలెనే పెంచుకొంటున్నారు. ఒకరి నొకరు సంశయించుకొంటూ భయపడుతు పందెములు పెట్టుకొని యుద్ధసన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం శక్తిలేకపోయినా ముందుముందు యివన్నీ మరియొక ఘోరయుద్ధానికి దారితీస్తవి. మానవు డోరతప్పడు.

నేడు ప్రపంచం ఒకటే అన్నారు విల్కీ! ప్రపంచశాంతి అవిభాజ్యం అన్నారు రష్యా రాయబారి లిటివనోవ్. కాని ఆచరణలో యివన్నీ తుంగలో తొక్కబడుతున్నవి. వీరి దృక్పథాలు మారితేగాని ప్రపంచం బాగుపడదు.

మహిళాసభ వివరాలు

6 తేది నెల్లూరులో జరుగు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ మహిళాసభ వివరాలు—

సభాధ్యక్షత మంత్రి రుక్మిణమ్మగారని తెలుసుగదా - పతాకప్రతిష్ఠ శ్రీమతి భారతీదేవిరంగాగారిచేతను - ప్రారంభోత్సవం కడప రామసుబ్బమ్మగారి చేతను జరుపబడును.

సభ పురమందిరంలో జరుగును.

కావలి డి. ము. కోర్టులో.
కావలి కో ఆపరేటివ్ అర్బన్‌బ్యాంకి
క్లయిం నెం. 334/1934 రు.

శెక్రటరి వారణాశి సాంబయ్య — వాది.
పఠాన్ సన్నేఖాన్‌వగైరాలు — ప్రతివాదు.

యీనెంబరున 1 ప్రతివాదితాలూకు, షెడ్యూలు దాఖలా స్థిరాస్థి కావలి డి. ము. కోర్టువారి యెదుట తే 7-10-46 దిన యాలం వేయబడును.

షెడ్యూలు:- కావలి సబురిజిస్ట్రారులోచేరిన కావలి తాలూకా, కావలి నెం. 2 రు వార్డు అసెస్మెంటు నెం 234 రు వరసవీధిలో, పోస్టుఆఫీసుకు యెదురు వీధిలో 1 ప్రతివాది కాపురంచేయుయిల్లు కాళిస్థలంకు హద్దులు:- తూర్పు కసాయి. మొహిద్దీన్‌సాహెబు యింటిగోడ, కొంతవరకు రోడ్డుగోడ. పడమర, రాజవీధి. వుత్తరం పఠాన్ బాబూఖాన్ యింటిగోడ కొంతవరకు రోడ్డుగోడ కొంతవరకు యీహద్దుల లోని రెండు ఘాలాం, 3 అంకణములుగల పూరి ఇల్లు ఒకటిన్ని, ముందుప్రక్క పూరిపంచయున్ను. ఖాళీస్థలం షుమారు 6 అంకణములున్ను సర్వాంపాట రు 225-0 0 లు.

సిద్ధాంతి వెంకటసుబ్బయ్య, వాది ప్లీడరు.

నెల్లూరు జిల్లా కోర్టులో.
E. P 93/46.

పోతల రామసుబ్బమ్మ — పిటిషనరు.
1. సంగూరు వెంకటసుబ్బారెడ్డి
2 ఆ బాలక్రిష్ణారెడ్డి
3. ఆ రామక్రిష్ణారెడ్డి మైనర్లు గార్డియన్
1.వ రెస్పాండెంటు } రెస్పాండెంట్లు.

పిటిషనరుతల్లి రామయ్యా రేటు సంగూరు శంకరమ్మకు The New India Life Assurance Company Ltd వారి వద్దనుంచి రావలసిన రు 2500 లు పిటిషనరు రాబట్టుకొనేలాగు సక్సేషన్ సర్టిఫికేటు యిప్పించవలసినకోరుచూ పిటిషనరు దాఖలు చేసిన పిటిషన్ రెస్పాండెంట్లకు నోటీసునిమిత్తము తే 5-10-46 దికి వాయిదావేయబడివున్నది. రెస్పాండెంట్లుకు యేమైన ఆక్షేపణలున్నయెడల ఆనాడు పగలు 10 గంటలకు ఈ కోర్టుయెదుటహాజరై తెలుపుకొనవలెను. దువ్వూరు శ్రీనివాసులురెడ్డి.

పిటిషనరు అడ్వకేటు.

బెజవాడ చంద్రశేఖరరెడ్డిగారి నిర్యాణం

అపరబుద్ధుడు, అహింసావాది, వదాన్యశేఖరుడు, ఋజువర్తనుడగు రెడ్డిగారిపేర స్మారకచిహ్నము నెలకొల్పవలెను.



జననం

రెడ్డిగారు 24—6—1888 ఉదయం 8 గంటలకు పైన తల్లిగారివుట్టినిల్లగు నార్తమోపూరున రేబాల వారింట జన్మించిరి.

తల్లిదండ్రులు

తండ్రి వదాన్యశేఖరులగు బెజవాడ పట్టాభిరామ రెడ్డిగారు, తల్లి నెల్లూరున పురమందిరము మున్నగు శాశ్వత నిర్మాణములజేసి యశోకాయులైన రేబాల లక్ష్మీనర్సారెడ్డిగారి సోదరీమణి.

బాల్యం

రెడ్డిగారు బాల్యముననే బుద్ధచరిత్ర చదివి తదాది శాకాహారులై జీవితాంతము వరకుగూడ యేమర్యాసనము లెరుగక, మనోవాక్కాయ కర్మములందు పైతము అహింసావాదిగా పరమశాంతమూర్తియై అపర బుద్ధ లనిపించుకొనిరి.

విద్యాభ్యాసం

వీరు పచ్చయప్పకాలేజీలో యఫ్ ఎ. వరకు చదివిరి. విద్యార్థిగాగూడా నిరాడంబరులు, సాధుచిత్తులుగా కాలముగడిపిన యోగ్యమూర్తులు.

కాంగ్రెసువాది.

రెడ్డిగారు ప్రథమమునుండి కాంగ్రెసువాది. కాంగ్రెసుసంస్థకు, రెడ్డిజనసంఘమునకు, శుభకార్యములకు, బీదవిద్యార్థులకు, ఆపన్నులకు, వారువీరన నేల అడిగినవారికి నహియనకుండా కొన్నివేలు నిరాడంబరంగా దానముజేసి తండ్రివలెనే కీర్తిని గడించిన ధర్మాత్ముడు.

జైలుశిక్ష.

కొంతకాలం జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులుగాగూడ నుండిరి. నెల్లూరు స్టోనుహౌసుపేటలో యిచ్చిన ఉపన్యాసానికి వీరిమీద సెక్యూరిటీ కేసుపెట్టి 1922 సం. ఏప్రెలు 13 తేది 1 సం॥ కఠినశిక్ష విధించిరి. ఆనాడు రాజకీయ ఖైదీలకు ఎ. బి క్లాసులులేవు. వేలూరుజైలులో తిండి సరిపడక చాలాజబ్బుచేసింది. తర్వాత కడలూరుకు మార్చబడి 1923 లో విడుదలై మద్రాసులో మాయింట 10 దినములుండి డాక్టర్ ఎర్స్కిన్‌దొరగారిచే చికిత్సపొందిరి. అప్పుడు ఆంధ్రపత్రిక ఆఫీసులో వీరిగౌరవార్థము పత్ర, సన్మానము, పెద్దతతిగ్గదింపు జరిగింది.

వివాహం.

రెడ్డిగారికి 17-8-24 న వివాహం జరిగింది. ఇదువురు సంతానం. పుత్రునికి పదేళ్ళు, పుత్రికకు మూడేళ్ళు.

అరవిందాశ్రమం.

రెడ్డిగారు నిరంతరం ఆధ్యాత్మికధ్యాన తత్పరుడు. 1929 లో పాండుచ్చేరి అరవిందాశ్రమమునకు భార్యతోగూడవెళ్ళి 1935 వరకుండి తర్వాతవచ్చిరి.

నిర్యాణం

రెడ్డిగారికి ఏప్రెలులో జబ్బుచేసి డాక్టరు గురుస్వామి మొదలియార్‌గారి చికిత్సతో నెమ్మదించినది. తిరిగి ఆగస్టు 8 తేది మద్రాసుతీసుకవచ్చిరి. రక్తం ఎక్కించబడెను. మొదట అనుకూలించినదికాని పిదప వ్యాధి వికటించింది. 18 తేది రాయపురం ఆసుపత్రిలో చేర్చిరి. 20 తేది రాత్రి 3 వ యామము ఏకాదశి షష్ఠ్యకాలమున పరమపదించిరి. వీరివయస్సు చనిపోవునప్పటికి 58 సం॥ 3 మాసములుమాత్రమే. వీరి ఆత్మకు శాంతికలుగుగాక.

స్మారక చిహ్నం

ధనాఢ్యులగు వీరిబంధువులు రెడ్డిగారిపేర నెల్లూరులో ఒక గ్రంథాలయమో, వత్రమో నిర్మించ కోరెదను.

—వాకాటి వీరరాఘవరెడ్డి.

అంత్యక్రియలు.

రెడ్డిగారి శవాన్ని మద్రాసునుండి 21-9-46 తేది పగలు 12 గంటలకు బుచ్చిరెడ్డిపాళెము కారులో తీసుకవచ్చిరి. రెడ్డిగారి యిష్టప్రకారం హౌసుతోటలో సమాధియొనర్చిరి. శవముతోటి బంధుమిత్రులు యితరపెద్దలు, గ్రామంలోని అశేషజనంవచ్చిరి. ఆజాతశత్రుని మరణానికి కంటతడిబెట్టనివారుండరు. దొడ్ల కుటుంబపెద్దలు బెజవాడ రామచంద్రారెడ్డి, దొడ్ల బలరామిరెడ్డిగారలున్నూ సమాధినాడు పంచయువంనాదు గూడావచ్చి కార్యకలాపములు పూర్తియగువరకు వుండిరి.

అంత్యక్రియలు రెడ్డిగారి సోదరులగు బెజవాడ గోపాలరెడ్డిగారిచే జరుపబడెను.

కర్మాంతరం

రెడ్డిగారి కర్మాంతరం ప్రథమంలో 28 తేది నిర్ణయింపబడినది గాని తిరుగా 30 తేదికి మారింది. మూడురోజులు కర్మ, తే 30, 1, 2 లలు.

—మా. వి.

సానుభూతి

శ్రీ బెజవాడ చంద్రశేఖరరెడ్డిగారి అకాలమరణమునకై వారికుటుంబములోపాటు మండలమంతా శోకించుచున్నది. శేఖరయ్య దేశసేవ నిరాడంబరమైనది, స్వార్థరహితమైనది, పేర్కొనకగన్నది. వారి బంధువర్గమునకు కుటుంబమునకు నాసానుభూతి.

— వెన్నెలకంటి రాఘవయ్య.

జమీందారీ రద్దు కావాలె.

(1 వ పేజీ కొరవ)

దగునోటిర్ణయించి ఏసెటిల్మెంటు ఆక్టులో చేయదగిన సవరణలు చేయవలసియుండును. యెస్టేట్లను సర్వే జరిపించుటయు సెటిల్మెంటు యేర్పాటుచేయుటయు కోర్టులఅధికారములో నుండుట వాస్తవము. గ్రామ సముదాయపుభూముల (Communal Land) సమస్య సెటిల్మెంటు చేయించుటవలన పరిష్కారం కాగలదు. ప్రతి గ్రామములోగల సముదాయపు భూముల నిర్ణయముకావించి, 20 వ సెక్షన్‌క్రింద వ్యవహరించి తృప్తికరమైన పరిస్థితులను కలుగజేయవచ్చును. —(సశేషము)

నోటీసు.

నెల్లూరుతాలూకా సర్వేపల్లి గ్రామకాపురస్థులు మహమ్మదీయులు, షేక్ అబ్దుల్‌కాదర్‌సాహెబ్ కుమార్లు(1) షేకుమాబుసాహెబు(2) ఆ. కాజావుసేన్ సాహెబ్(3) గౌస్‌మొహిదీసాహెబ్ (4) కాజామొహిదీ సాహెబ్ (5) మాబునేసాసాహేబు (6) పాచ్చాబీ, (7) కరంబీ, 1 మొదలు 7 వరకు మైనర్లుఅయినందున గార్డియన్‌తల్లి బీజాన్‌బీబీ, ఇందువల్ల తెలియజేయునదేమనగా:- పై మైనర్లతండ్రియిన్ని నా భర్తయున్నూ అగు షేక్ అబ్దుల్‌కాదరుసాహెబు అనువారు సుమారు మూడు సంవత్సరములనుండి బుద్ధి చలించి యున్నారు అతనికి బుద్ధి స్వాధీనములేదు. దీనికి ఆధారము చేసుకొని అతనితమ్ముడు షేక్ దస్తగిరిసాహెబు, మేనమామలు షేక్ కాలేషాసాహేబు, షేక్ చినిగిషాసాహేబు వీరలుచేయుదుర్బోధలకు లోంగి మమ్మలను విడనాడి మా కుటుంబమునకు వుండుకున్న సర్వేపల్లి బిట్ 5 పొన్నెంపాడు గ్రామంలో చేర్ని సర్వే నెం 441/B యు 1-70 ట్లలో యు 0-51¾ ట్లు నెం. 148 రు పట్టాలోచేరిన సర్వే నెం. 472 యు 5-78 ట్లలో యు 0-50 ట్లు మొత్తం యు 1-13¾ ట్లు భూమిని మా పోషణకు లేకుండా అన్యాక్రాంతం చేయదలచియున్నారు. గనుక ఎవ్వరుగాని సదరు భూములను యితర స్థిరచరాస్తులను విక్రయించుకొన్నను అతనివల్ల అప్పు పత్రములు వగైరాలు వ్రాయించుకొన్నను, యితర ఏవిధమైన అన్యాక్రాంతము చేయుంచుకొన్నను చెల్లనేరవు యిందుకు విరుద్ధంగా ఎవ్వరు ఏమిచేసినను వృధాగా నష్టపడుటయేగాక నేము జరిగించబోవు శివిల్ క్రిమినలు చర్యలకు బద్ధులుకాగలరు.

యిండ్ల. సాక్షులు: షేక్ మాబుసాబు.

యిట్లు నోటీసు: షేక్ బీజాన్‌బీబీ చేవ్రాలు

కావలి డి॥ ము॥ కోర్టులో.

ఇ ఏ. 168/46. ఒ. ఎస్. 320/41.

మద్రాసు హైకోర్టు సెకండు అప్పీలు నెం. 542/44

దండు చెంచురెడ్డి:—వాది అండు 1 రెస్పాండెంటు.

దత్తుల లక్ష్మమ్మ వగైరాలు:—ప్రతివాదులు అండ్ అప్పిలెంట్లు.

యీనెంబరు అప్పిలెంట్లకు 1 రెస్పాండెంటువల్ల రావలసిన ఖర్చుల డిక్రీబాబుకు వారంటు మొత్తంకు కావలి డి. ము. కోర్టుపైల్ ఒ. యస్. 310/41 నెంబరుగల కోర్టు డిపాజిట్‌లోయుండే 1 రెస్పాండెంటుబాబుకు సైకములో అప్పిలెంట్లు జప్తిచేయించియున్నారు. 1 రెస్పాండెంటుకు ఆక్షేపణలున్నయెడల 14—10—46 తేది కోర్టుకు హాజరై తెలుపుకోవలసినదిగా యిందువల్ల వెల్లడిచేయడమైనది.

తింగనపల్లి రామమూర్తి, అప్పిలెంట్ల అడ్వకేటు.

రంగూన్ టేకు

దూలాలు - దంతులు సరములు వగైరా అమ్మబడును

—పురి వెంకటసుబ్బయ్య

కోమలవిలాస్ ప్రక్క సైకిల్‌షాపు

ట్రంకురోడ్డు — నెల్లూరు.



ఏబది ఏండ్లుగ ప్రజాలోకమునకు అమూల్యసేవ జేయుచు, ప్రజలఆరోగ్యమును పెంపొందించుచు, ఆనంద సంతృప్తులను కల్గించి, ప్రఖ్యాతమైనదని వెల్లడించుటకు గర్వించుచున్నాము.

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్ టి. నగర్ . . మద్రాసు.

EASTERNS 379

కావలెను.

శ్రీ జన్నవాద కామాక్షితాయి దేవస్థానమునకు ఇద్దరు జమాసులు కావలెను. యోగ్యత సమర్థించి జీతములు యివ్వబడును. వయస్సు - కులము - యోగ్యతలతోటి యీ క్రిందవారికి తే 15—10—46 లోపల దరఖాస్తులు పంపుకోవలెను.

బుచ్చిపోస్టు జన్నవాద } ఓరుగంటి వెంకటక్రిష్ణయ్య. for మేనేజింగ్ ట్రస్టీ.

నమ్మకమయిన నగలవర్తకులు

గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారుచేయబడి యున్నవి. తేనివి అర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును.



క్షీరబల

పక్షవాతము - రక్తవాతము - కీళ్లనొప్పులు మొదలగు సమస్త వాతవ్యాధుల రోగొట్టును.

కల్పాశ్రమము — నెల్లూరు.

9500 కేసులు నయమయినవి.

టాన్సినాల్ TONSINOL

గొంతుకండలకు కత్తికోతలేని మందు.

40 రోజులకు రు 9 లు. 20 రోజులకు రు 5 లు.

నాస్ట్రినాల్ NOSTRINOL

ముక్కుకండలకు, తలనొప్పికి వాసనతెలియకుండుట, వీటికి ఆపరేషన్‌లేని మందు.

పెద్దబుడ్డి రు 4.8.0, చిన్నబుడ్డి రు 2.8.0.

వి. పి. ఛార్జి రు 0—14—0 లు. అన్ని మందులషాపుల్లో దొరకును.

కష్టతరమైన కేసులలో మా టాన్సిల్సు స్పెషలిస్టు డాక్టర్ డి. అప్పారావు L.I.M. గారి సలహాపొందండి.

టాన్సినాల్ లేబరేటరి, 63 గోవిందప్పనాయకన్‌వీధి - మద్రాసు.

Printed and Published by N. V. Rama Naidu, at the Zamin Ryot Power Press, Danduvari Street, Nellore.